వైభవంగా గోదారంగనాథ స్వామి కల్యాణం


కల్యాణ మహోత్సవంలో భక్తులు


విరాళం అందజేస్తున్న హేమంతరావు, పద్మజ దంపతులు

నిజాంపేట్ : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ వార్డు మధురానగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు మారుతి స్వామి ఆధ్వర్యంలో గోదారంగనాథ స్వామి కల్యాణాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

ఆలయ నిర్మాణానికి విరాళం..

మధురానగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్ట లక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చలసాని హేమంతరావు, పద్మజ దంపతులు రూ. 1,01,116 లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ధన, వస్తు రూపేణ సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మారుతి స్వామి, కమిటీ సభ్యులు విష్ణువర్ధన్‌రావు, మద్దయ్య, నవీన్, రామ లక్ష్మారెడ్డి, రామ్ ప్రసాద్, కమల్‌కుమార్, హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.


గాంధీనగర్‌లో రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే వివేకానంద్


రంగారెడ్డినగర్‌లో కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు

నియోజకవర్గవ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువతకు స్ఫూర్తి ప్రదాతగా, భారతదేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువత పెడదోవ పట్టకుండా స్వామి వివేకానంద చూపిన మార్గంలో పయనించాలని వారు సూచించారు. అలాగే యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించగా యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. -కుత్బుల్లాపూర్


ప్రగతినగర్‌లో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి తదితరులు


భౌరంపేట్‌లో నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ నర్సారెడ్డి భూపతిరెడ్డి


భౌరంపేట్‌లో బీజేపీ నాయకులు..


నిజాంపేట్‌లో డాక్టర్ రాజు ఆధ్వర్యంలో ..

ఘనంగా మిద్దె మైసమ్మ ఆలయ వార్షికోత్సవం


పూజల్లో భక్తులు

దుండిగల్: స్థానిక మిద్దె మైసమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుండిగల్ గ్రామస్తులు, కుమ్మరి కులస్తులు పూజలు చేసి అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అన్నదానం.. చీరల పంపిణీ చేపట్టారు. ఆలయ నిర్మాణ కర్త కామ్రేడ్ వీర మల్లన్న మాట్లాడుతూ.. రూ. 35 లక్షలతో ఆలయాన్ని నిర్మించామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మొదటి ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్ ప్రజాపతి, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి, తెల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పావని ప్రజాపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


సీసీ రోడ్డు పనులకు శంకుస్థపన చేస్తున్న చైర్‌పర్సన్ కృష్ణవేణి, కౌన్సిలర్ కృష్ణ

దుండిగల్: మున్సిపాలిటీలోని మల్లంపేట్ 26వ వార్డు కేవీఆర్ వ్యాలీలో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, రూ.35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సెంట్రల్ లైటింగ్ పనులకు మున్సిపాలిటీ చైర్ పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, దూలపల్లి కౌన్సిలర్ కిరణ్, నాయకులు సంగొల్ల తిరుమలేశ్, అక్కమొల్ల భిక్షపతి, శ్రీశైలం, మల్లేశ్, వివిధ కాలనీ ప్రెసిడెంట్లు, కాలనీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు


ఇందిరాగాంధీ కూడలి వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం

జగద్గిరిగుట్ట : కుత్బుల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు శ్రవణ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ కూడలి వద్ద కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సాయికుమార్ పంతుల హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వేణు గౌడ్, రాఖీ, త్రినాథ్, కిశోర్, భరత్ పటేల్, సునీల్ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ : సుచిత్ర నుంచి అల్వాల్‌కు సమయానుకూలంగా బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎప్పుడో ఒకసారి వస్తున్న బస్సులోకి ఎక్కి ఫుట్ బోర్డులో ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. అటు సికింద్రాబాద్ ఇటు మేడ్చల్ డిపోల నుంచి బస్సుల సంఖ్య ఉదయం, సాయంత్రం వేళల్లో పెంచాలని విద్యార్థులు కోరుతున్నారు. గతంలో ఇక్కడ బస్సులు ఎక్కే క్రమంలో పలువురు విద్యార్థులు కింద పడి తీవ్ర గాయాలు కాగా మరికొందరు మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అదనపు బస్సులు నడపాలని విద్యార్థులు, ప్రయాణికులు కోరుతున్నారు.

క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ ఆర్థిక సాయం


బాధిత మహిళకు చెక్కు అందజేస్తున్న శివాజీ రాజు తదితరులు

కుత్బుల్లాపూర్: కొంపల్లి ఉమామహేశ్వర కాలనీకి చెందిన పెన్మత్స ప్రభావతి ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఆమెది నిరుపేద కుటుంబంతో పాటు ఒంటరి మహిళ, దివ్యంగురాలు కావడంతో కాలనీ వాసులు క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పాత్తూరి శివాజీ రాజు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వరాహలరాజు, సభ్యులు భానుకుమార్, నాగరాజుతో కలిసి ఆదివారం ప్రభావతి నివాసానికి వెళ్లి రూ.10 వేల చెక్కు అందజేశారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ.. నిరుపేద క్షత్రియులకు విద్య, వైద్యం విషయంలో ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో నరేందర్ రాజు, వెంకట రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు


మహిళలతో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి

సుభాష్‌నగర్: కుత్బుల్లాపూర్ మండల ఐద్వా, డీవైఎఫ్ఐ, సీఐటీయూ కమిటీల ఆధ్వర్యంలో షాపూర్‌నగర్‌లోని మహిళలకు ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు కీలుకాని లక్ష్మణ్, కుత్బుల్లాపూర్ మండల ఐద్వా అధ్యక్షురాలు రావుల స్వాతి హాజరై పోటీలు ప్రారంభించారు. సంజయ్‌గాంధీనగర్, షాపూర్‌నగర్, న్యూ షాపూర్‌నగర్, కళావతినగర్‌కు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు అంజయ్య, శీను, కరుణాకర్, మహిళా నాయకులు జమున సిస్రామాని, డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు నాగరాజు, సీపీఎం నాయకులు సత్యం పాల్గొన్నారు.


పోటీల్లో పాల్గొన్న మహిళలు

మాజీ కౌన్సిలర్ వరమ్మ ఆధ్వర్యంలో..

జగద్గిరిగుట్ట : డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్‌లో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ లాంటి ఉక్కు మనిషి స్ఫూర్తితో మహిళా సాధికారిక కోసం ఉద్యమించాలని కోరారు. ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుంజ శ్రీను, ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ , కాంగ్రెస్ మాజీ ఏఐసీసీ మెంబర్ డాక్టర్ చింతల యాదగిరి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ మహిళా శక్తి పేరుతో సీఎం రేవంత్ రెడ్డి మహిళలను ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు భూదాల అమర్ బాబు, ఐఎన్‌టీయూసీ జాతీయ ఆర్గనైజర్ నాగరాజు, అంబటి రాణి, సతీశ్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మేడ్చల్ జిల్లా ఆర్ లక్ష్మి, జ్యోతి, రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్, మహేశ్, మంగ, తిరుపతమ్మ, సులోచన, శోభ, అడ్వకేట్ గూడ సాయి పూజ, మౌనిక పాల్గొని గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక బహుమతి అందజేశారు.

పాత కమిటీనే మళ్లీ ఏకగ్రీవం


నూతనంగా ఎన్నికైన సభ్యులు

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశంలో గత కమిటీనే మళ్లీ కొనసాగిస్తూ కాలనీవాసులు ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించారు. అధ్యక్షుడిగా కుంట సిద్ది రాములు, ప్రధాన కార్యదర్శిగా తోకల నగేశ్‌రెడ్డి, కోశాధికారిగా చిత్తనూరి రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాలనీవాసులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ప్రత్యేక అభిరుచులపై శ్రద్ధ పెట్టాలి

పోచారం: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటూనే ప్రత్యేక అభిరుచులపై శ్రద్ధ చూపాలని శ్రీనిధి యూనివర్సిటీ ప్రొ చాన్స్‌లర్ నర్సింహారెడ్డి అన్నారు.ఆదివారం యంనంపేట్‌లోని శ్రీనిధి యూనివర్సిటీలో నిర్వహించిన రంగ్ మంచ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికాబద్ధంగా పరిశ్రమించాలన్నారు. ప్రత్యేక అభిరుచుల ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రంగోలి పోటీల్లో ప్రతిభను చాటిన విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యూనివర్సిటీ డీన్ డాక్టర్ కార్తికేయన్, వివిధ శాఖల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు శ్రీ గోదారంగనాయక స్వామి కల్యాణం

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు సమీపంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఈ నెల 13న గోదా రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉ.10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ఉంటుందని తెలిపారు.

DOCUMENTS LOST
I, AITHAN SANTOSH YADAV S/o.A.MALLESH YADAV, Age:50 Yrs. have lost my original sale deed Document No.1685/79, Dated : 01/03/1979 of all that Municipal H.No.11-4-43 at Bazarguard, Hyd. admeasuring 87.0 sq.yards or 73.08 sq.mtrs. the said documents went missing while I was travelling IDPL Colony to Balanagar. If any one found Pls inform.
Ph : 9381505538

వృద్ధురాలిని నమ్మించి..

ఐదు తులాల బంగారు గొలుసు అపహరణ

జీడిమెట్ల: వృద్ధురాలికి మాయమాటలు చెప్పి ఆమె వద్ద ఉన్న 5 తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భౌరంపేటకు చెందిన చింతకింది శంకరమ్మ (65) జ్వరంగా ఉందని గ్రామంలోని బొడ్రాయి సమీపంలోని ఓ ఆస్పత్రికి వెళ్లింది. అక్కడ గుర్తుతెలియని వ్యక్తి శంకరమ్మతో మాటలు కలిపాడు. ఇంటి వద్ద దింపుతానని శంకరమ్మను బైక్‌పై ఎక్కించుకుని మల్లంపేట వైపునకు తీసుకెళ్తుండగా శంకరమ్మ ప్రశ్నించగా చిన్నపని ఉందని ఇప్పుడే దింపుతానని చెప్పాడు. అప్పటికే మరో వ్యక్తికి సమాచారం అందించి ఇద్దరు ప్లాన్ వేసుకున్నారు.

దొంగలు ఉన్నారు.. గొలుసు దాచుకో అని చెప్పి..

సదరు వ్యక్తి వృద్ధురాలితో ఇక్కడ దొంగలు ఉంటారని మెడలోని చైన్ దాచుకొమ్మని చెప్పగా శంకరమ్మ గొలుసు తీసి దాచుకునే క్రమంలో వెనుక నుంచి వచ్చిన వ్యక్తి ఆ గొలుసును లాక్కొని పారిపోయాడు. మరో వ్యక్తి గొలుసు లాక్కెళ్లిన వ్యక్తిని పట్టుకువస్తానని చెప్పి అతను కూడా పారిపోయాడు. దీంతో శంకరమ్మ లబోదిబోమంటూ రోడ్డుపైకి వచ్చి జరిగిన విషయాన్ని స్థానికులకు తెలిపి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పీవీ ఎన్‌క్లేవ్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓల్డ్ బోయిన్‌పల్లి: పీవీ ఎన్‌క్లేవ్ స్నేహ సీనియర్ సిటిజన్ కార్యాలయ ఆవరణలో రూ. 15 లక్షల కార్పొరేటర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కాలనీవాసులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జిమ్ చేసి అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీవీ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ ప్రతినిధులు ఓపెన్ జిమ్ కావాలని కోరడంతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఏర్పాటు చేశామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పీవీఎన్‌క్లేవ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ ఆశా, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ నాయకులు మల్లేశ్‌యాదవ్ అసోసియేషన్ సలహాదారులు వేణుగోపాల్, ఎం. నారాయణరావు, టీ. నారాయణరావు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జగదీశ్, వైస్ ప్రెసిడెంట్ రమేశ్‌యాదవ్, కార్యదర్శి కేవీ కృష్ణ, ప్రసాద్, నైసిల్, కృష్ణావేణి, మినీ పాండే, శైలిత, అమనితో పాటు కాలనీ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు అందించిన ఘనత కేసీఆర్‌దే


డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. దుండిగల్‌లో డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండు పడక గదులతో ఇళ్లను నిర్మించి నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించామన్నారు. అలాగే మౌలిక వసతుల కల్పనతో పాటు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కృష్ణవేణి, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, జక్కుల విజయ, ఆనంద్, శంకర్ నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులు


అనారోగ్యంతో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్: అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా దామరకుంట గ్రామానికి చెందిన పెంట సుధాకర్ (40) కొంపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. కాగా మద్యానికి బానిసైన సుధాకర్ ఆదివారం ఉదయం కొంపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. అనారోగ్యంతో సుధాకర్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లీకూతుళ్ల అదృశ్యం



కుత్బుల్లాపూర్ : తల్లీకూతురు అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సునీల్ కుమార్ గోస్వామి, పుష్ప కుమారి (27) తమ కూతురు లక్ష్మితో కలిసి ఉద్యోగం కోసం ఇటీవలే కొంపల్లిలోని దేవరయాంజాల్‌కు వచ్చారు. కాగా శనివారం పుష్పకుమారి కూతురిని తీసుకుని ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లింది. దీంతో కుటుంబ సభ్యులు తెలిసినవారు, బంధువుల ఇండ్లల్లో ఆరా తీసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బ్లూ ఇండియా పార్టీలో చేరిక

నిజాంపేట్ : బ్లూ ఇండియా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ 125 డివిజన్ గాజులరామారంలోని కావరు సతీశ్‌కుమార్ యాదవ్ నాయకత్వంలో 30 మంది కార్యకర్తలు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈడబ్ల్యూఎస్ కోటా వల్ల బీసీలకు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు నష్టం జరుగుతుందని, వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. కావరు సతీశ్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తున్న బ్లూ ఇండియా పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్ అమీరుద్దీన్, ప్రధాన కార్యదర్శి కమ్మెట భూపాల్, జాతీయ అధికార ప్రతినిధి, మధు, భూంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 125 డివిజన్‌కు చెందిన నాయకులు మహేశ్, అజయ్, వికాశ్, చంద్రకాత్, శ్రీకాంత్, రాజు, అనంద్, షాబుద్దీన్, రాజేశ్, దేవదాస్, నరేశ్ పాల్గొన్నారు.


శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రసాద్‌గౌడ్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220366
9912348029